

## కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం సాధ్యం

- ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు
- ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం
- దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేతమైన వర్గీకరణ నిర్ణయాన్ని తీసుకున్నారు


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

బుధవారం | 26 ఫిబ్రవరి 2025 | 10 పేజీలు


# ఎన్నికల యుద్ధం.. సిబ్బంది సిద్ధం



5లో

- ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం..
- రేపు పోలింగ్ ■ మార్చి 3న ఓట్ల లెక్కింపు..
- ఎన్నికల నిర్వహణకు అధికారుల సమాయత్తం
- నేడు పోలింగ్ సిబ్బంది సామగ్రి అందజేత
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రత
- వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియ..
- సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్లు..

మెదక్ -నిజామాబాద్-ఆదిలాబాద్- కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ను పారదర్శకంగా నిర్వహించేందుకు ఉమ్మడి జిల్లా అధికారయంత్రాంగం సిద్ధమవుతోంది. ఆదిలాలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్లు ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొరకు నియమింబడిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, అదనపు ప్రిసైడింగ్ అధికారులకు ఈపాటికే శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 27న జరిగే పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రిసైడింగ్ అధికారి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా పర్యవేక్షించాలన్నారు. 26న ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో సామగ్రి పంపిణీ కేంద్రానికి చేరుకోవాలని, సకాలంలో రిపోర్టు చేసి పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన సామగ్రి, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పరిశీలించి కేటాయించిన ప్రకారం ఉన్నవాటి వివరాలు సరిచూసుకుని తీసుకోవాలన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్సులకు సీలు వేయాలని, సిబ్బంది కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ వెబ్ కాస్టింగ్ ఉంటుందని, విధుల్లో నిర్లక్ష్యం లేకుండా వ్యవహరించాలని, పోలింగ్ ప్రక్రియను పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని తెలిపారు.




## ముగిసిన ప్రచారం పర్వం

- ప్రలోభాల పర్వం షురూ ■ చివరి రోజు హోరెత్తిన ప్రచారం..
- ప్రలోభాలపై ప్రత్యేక నిఘా ■ పట్టభద్రుల ఓట్లకు ఒకే అభ్యర్థి
- గెలుపు కోసం ఆరాటం ■ పెద్దల సభకు వ్యూహ ప్రతివ్యూహాలు
- ఓటర్లకు డబ్బుల పంపిణీకి ఎక్స్‌పర్ట్‌ల నియామకం..

కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు కూడా ఎన్నికలు ఈనెల 27న జరుగనున్నాయి.. ఈ ఎన్నికల ప్రచార పర్వం మంగళవారం సాయంత్రం ముగిసింది.. ఇన్ని రోజులూ ఎడతెరిపి లేకుయికండా కొనసాగిన ప్రచార పర్వం ముగియడంతో ఇక తెర వెనుక ప్రలోభాల పర్వం మొదలైంది. బరిలో ఉన్న అభ్యర్థులు అంతా బహిరంగ ప్రచారాలు మానుకుని రహస్య సమావేశాలు, ప్రలోభాల వ్యూహాల్లో తలమునకలయ్యారు.



## శంభో శివశంభో

### నేడు మహాశివరాత్రి పర్వదినం..

జ్యోతిర్లింగం ఆవిర్భవించిన పవిత్రమైన రోజు.. ముక్కంటిని కొలిస్తే మోక్షం సిద్ధిస్తుందన్న నమ్మకంతో శివరాత్రి పర్వదినాన 'ఓం నమఃశివాయః' మంత్రాన్ని జపిస్తూ.. భక్తులు శివనామస్మరణలో మునిగి తేలనున్నారు. ఉదయమే స్నానాలు చేసి, శివుడి సన్నధిలో పూజలు చేసి.. ఉపవాస దీక్షలతో జాగారం చేస్తూ మహాదేవుడి సేవలో తరించనున్నారు. ఇందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని శైవక్షేత్రాలు విద్యుత్ దీపాలంకరణలతో సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి.



వివరాలు లోపలి పేజీల్లో

### ఏసీబి వలలో
## ఎక్సైజ్ ఎస్సై, పీసీ

- రూ.10వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం
- బైంసా ఎక్సైజ్ కార్యాలయంలో..



నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలో మంగళవారం ఆదిలాబాద్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆధ్వర్యంలో పక్కా సమాచారం మేరకు సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించగా ఎక్సైజ్ మహిళా ఎస్సై, ఓ మహిళా కానిస్టేబుల్ లంచం తీసుకునే విషయంలో పట్టుబడ్డారు. అయితే బైంసా మండలంలోని ఓ గ్రామంలో ఇద్దరు తెల్ల కల్లు వ్యాపారులు తమతమ పరిధిలో తెల్లకల్లు అమ్ముకునే నేపథ్యంలో.. సదరు మహిళా ఎస్సై 10వేల రూపాయలు లంచం అడిగినట్లు ఫిర్యాదు దారుడు ఏసీబీకి సమాచారం అందించారు.

### వీధి కుక్కల నుంచి రక్షణ
## కల్పించే దిశగా చర్యలు

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో కుక్కల దాడుల నుంచి ప్రజలకు రక్షణ కల్పించే అంశంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. వివరాలు8

### 6 గంటల వ్యవధిలో హత్య
## కేసును ఛేదించిన పోలీసులు

- ముగ్గురు నిందితుల అరెస్టు ■ రిమాండ్‌కు తరలింపు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ జీవన్ రెడ్డి ■ నేరస్తులపై రౌడీషీట్..
- పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఇన్‌చార్జీ ఎస్పీ

3లో



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జీవన్ రెడ్డి



## ఎమ్మెల్సీ ఎన్నికలను
# పారదర్శకంగా నిర్వహించాలి

- డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఏర్పాట్లు పూర్తి చేయాలి
- సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి
- పంపిణీకి సిద్ధంగా ఎన్నికల సామగ్రి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)** మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికలలో భాగంగా ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగనున్న పోలింగ్ కొరకు బ్యాలెట్ బాక్సు, ఎన్నికల సామాగ్రి పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి బ్యాలెట్ బాక్సు, సామాగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న జరుగనున్న శాసన మండలి సభ్యుల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కొరకు ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, పట్టభద్రుల ఎన్నికల కొరకు 48 జంబో బ్యాలెట్ బాక్సు కేటాయించగా అందులో 8 అదనపు బాక్సులు, 48 స్మాల్ బ్యాలెట్ బాక్సు కేటాయించగా అందులో 8అదనపు బాక్సులు, ఉపాధ్యాయుల ఎన్నికల కొరకు 44 స్మాల్ బ్యాలెట్ బాక్సులు కేటాయించగా అందులో 8 అదనపు బాక్సులను కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 40 పట్టభద్రులు, 18 ఉపాధ్యాయ ఎన్నికల కొరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గంటలకు ర్యాండమైజేషన్ ప్రక్రియలో కేటాయించిన ప్రకారంగా బ్యాలెట్ బాక్సు, ఇతర సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని, భద్రతా చర్యల మధ్య పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా సమర్ధవంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, కలెకట్రేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## పట్టభద్రులు ఓటు హక్కు
# వినియోగించుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)** మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నికలలో భాగంగా ఈ నెల 27వ తేదీన జిల్లాలో జరుగనున్న పోలింగ్ రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ సంస్థలు, వ్యాపారం, పరిశ్రమలు, ట్రేడ్ ఇతర సంస్థల లో పని చేస్తున్న అర్హత గల ఓటర్లు తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగుతుందని, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులకు పోలింగ్ రోజున ప్రత్యేక ఆకస్మిక సెలవు వాడుకొనుటకు, ప్రైవేట్ సంస్థలలో పని చేసే ఉద్యోగులు, అధికారులకు ఓటు హక్కు విని యోగించుకునేందుకు వీలుగా విధులలో వెసలుబాటు కల్పించడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. అర్హతగల వారు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఆయా సంస్థల యాజ మాన్యాలు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సహకరించాలన్నారు.

---

# పట్టభద్రుల పక్షాన పోరాడే అభ్యర్థికి మద్దతు ఇవ్వాలి



**ముథోల్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)** ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యలపై పోరాడే వ్యక్తిత్వం ఉన్న బిజెపి పార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డికి మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జీ ధర్మపురి సుదర్శన్, తాటేవర్ రమేష్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన ముథోల్ లోని ప్రయివేటు పాఠశాలను సందర్శించి నిరుద్యోగులను, పట్టభద్రులను వారు కలిశారు.కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇస్తానన్న నిరుద్యోగ భృతి ఏమైందని, నిరుద్యోగుల పక్షాన పోరాడుతున్న బిజెపి పార్టీకి మద్దతు ఇవ్వాలన్నారు. ప్రయి వేటు జూనియర్ కళాశాలలో యాజమాన్యాలు ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాం గ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలవగానే ఫీజు రీయంబర్స్మెంట్ బకాయి లను చెల్లిస్తామని చెప్పి వారిని మోసగించారన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు పట్టభద్రులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇంచార్జ్ నరేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

---

# మహిళల సంక్షేమానికి చర్యలు

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్

**మంచిర్యాల, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)** మహిళల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కేంద్రాన్ని సందర్శించి వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ మహిళల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆరోగ్య మహిళా కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న మహిళలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, ఆరోగ్యం కొరకు పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



---



## బుగ్గజాతర ఏర్పాట్లను
# పరిశీలించిన డీసీపీ

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)** మహాశివరాత్రి సందర్భంగా బుధవారం బెల్లంపల్లి మండలంలోని బుగ్గరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో జరిగే జాతర ఏర్పాట్లు మంగళవారం సాయంత్రం మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పోలీసులకు ఆయన సూచించారు. బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో జరిగే బుగ్గ జాతరలో బందోబస్తు నిర్వహణ కోసం ఏసీపీ ఏ. రవికుమార్ నేతృత్వంలో ముగ్గురు సీఐలు, 8 మంది ఎస్ఐలు, 120 మంది పులి సిబ్బందిని నియమించినట్లు డిసిపి తెలిపారు. భక్తులు కూడా పోలీసులకు సహకరించి జాతర విజయవంతానికి సహకరించాల్సిందిగా కోరారు. అనంతరం డీసిపి భాస్కర్, ఏసిపి రవికుమార్ లు శివాలయంలో పూజలు చేశారు. భాస్కర్ వెంట ఏసిపి రవికుమార్, సిఐలు సయ్యద్ అఫ్జలుద్దిన్, దేవయ్య, తాళ్లగురజాల ఎస్సై చుంచు రమేష్ ఉన్నారు.

---




## బాలికలు బాగా చదువుకొని
# ఉన్నత స్థాయికి ఎదగాలి

- బాల్య వివాహాలు చట్ట రీత్యనేరం ■ జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్ర ప్రసాద్
- చిన్న వయస్సులో వివాహంతో ఆరోగ్య సమస్యలు..
- గ్రామంలో ఎక్కడైనా బాల్యవివాహాలు చేస్తే భయపడకుండా 1098 నెంబర్‌కు ఫోన్ చేయాలి

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)** బాలికలు బాగా చదువుకొని భవిష్యత్‌లో తమ కాళ్ళ మీద తాము నిలబడాలని, బాల్య వివాహాలు చేద్దామన్న ఆలోచనను రానివ్వద్దని జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. బంధువులు, తల్లిదండ్రులకు తక్కువ వయ సు ఉన్న పిల్లలకు పెళ్లి చేద్దామనే ఆలోచనలు వస్తూ ఉంటాయని, అలా ఆలోచన రావద్దంటే బాగా కష్టపడి చదువుకొని తమ కాళ్ళ పై నిలబడాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో షూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో బాల్య వివాహం, బాల కార్మికులు, బాలల అక్రమ రవాణా, బాలల పై లైంగిక వేధింపులు అనే అంశం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్ర ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత కష్టమొచ్చినా చదువును మధ్యలో ఆపివేయకుండా, చదువుకుంటూ ముందుకు పోవాలని విద్యార్థులకు సూచించారు. బాగా చదువుకుంటే పెళ్లి చేయాలని తల్లిదండ్రులకు వచ్చిన ఆలోచన కూడా మళ్లీ రాదన్నారు. 18 ఏళ్లలోపు పిల్లలందరి కోసం పనిచేయడానికి రాష్ట్రంలో చాలా వ్యవస్థలు ఉన్నాయన్నారు. అందులో ఒకటి షూర్ ఎన్జీవో అని తెలిపారు. గ్రామంలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినా, చేస్తున్న ఎవ్వరూ కూడా భయపడకుండా 1098 నెంబర్ కు ధైర్యంగా ఫోన్ చేయాలని సూచించారు. సమాచారం చెప్పిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం సఖి కేంద్రం నిర్వాహకురాలు సరస్వతి మాట్లాడుతూ చిన్న వయసులో పెళ్లయిపోయిందని, ఇప్పుడేం చేయాలని బాధపడకుండా 181 హెల్ప్ లైన్ నెంబర్ కు ఒక్క ఫోన్ చేస్తే ఆ పెళ్లి చెల్లుబాటు కాదని, దాని కోసం వివిధ రకాల చట్టాలు ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం లలిత కుమారి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సతీష్, షూర్ ఎన్జీవో డిస్టిక్ కో ఆర్డినేటర్ కె. వినోద్, చైల్డ్ సిబ్బంది ఉన్నారు.

## 6 గంటల వ్యవధిలో హత్య
# కేసును ఛేదించిన పోలీసులు

■ ముగ్గురు నిందితుల అరెస్టు ■ రిమాండ్‌కు తరలింపు ■ వివరాలు వెల్లడించిన డీఎస్పీ జీవన్ రెడ్డి
■ నేరస్తులపై రౌడీషీట్ నమోదు ■ పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఇన్‌చార్జీ ఎస్పీ



ఆదిలాబాద్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇంద్రానగర్ కాలనీలో యువకుడి సంచలనాత్మక హత్యకేసును ఆదిలాబాద్ పోలీసులు 6 గంటల వ్యవధిలో ఛేదించి నిందితులను అరెస్టు చేశారు. ఈ మేరకు ఆదిలాబాద్ డీఎస్పీఎల్ జీవన్ రెడ్డి మంగళవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. గ్యాంగులు నిర్వహిస్తూ, తమతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు ప్రేరేపించి, ఒప్పుకొని మాతో పాటే ఉండాలని పట్టణంలోని ఇంద్రానగర్ కాలానికి చెందిన కొమ్మవార్ రవి తేజ అనే యువకుడిని ముగ్గురు యువకులు దారుణంగా పొడిచి, హత్య చేశారని తెలిపారు. స్థానికులు గమనించి 108 వారికి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో టూ టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారన్నారు. అయితే రవితేజను రిమ్స్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారన్నారు. మృతుడి భార్య ప్రవళిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి నిందితులను పట్టుకోవడానికి ముగ్గురు సీఐల ను ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి, కేవలం 6 గంటల వ్యవధిలోనే హత్యకు పాల్పడిన ముగ్గురు నిందితులను ఏ-1 ఇంటి వద్ద అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. ముగ్గురు నిందితుల నుంచి, కత్తి, మూడు సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. అయితే ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు జల్సాగా తిరుగుతూ, అసాంఘిక కార్యకలాపాలకు, నేరాలకు పాల్పడడం జరుగుతుందని, ఈ క్రమంలోనే ఒక గ్యాంగ్‌గా ఏర్పడి నేరాలను చేయాలనే ఒక దురుద్దేశంతో క్రాంతి నగర్ కాలానికి చెందిన, డ్రైవర్ వృత్తి చేసుకుంటున్న, మరో గ్రూప్‌కు చెందిన కొమ్మవార్ రవితేజ (26)ను వొత్తిడి చేయగా అందుకు రవితేజ నిరాకరించడంతో మంగళవారం ఉదయం 2:30 గంటల సమయంలో ఏ-1 గోవింద్ కార్తీక్.. అలియాస్ గోల్డెన్ కార్తీక్, ఏ-2 చల్ కల ప్రణీత్ అలియాస్ సిద్ధు, ఏ-3 దావుల సాయికిరణ్‌లు కలిసి దారుణంగా బటన్ షాక్ తో పలుమార్లు గొంతులో, వెనుక మెడ భాగం పై పొడిచి హత్య చేశారని తెలియజేశారు. అయితే ఈ ముగ్గురు గత రాత్రి మద్యం సేవించి మద్యం మత్తులో, జిల్లా కేంద్రంలో పని ముగించుకొని ఇంటికి తిరిగి వెళుతున్న కొమ్మవర్ రవితేజను దారి మధ్యలో అడ్డగించి హత్య చేసినట్లు తెలిపారు. ఏ-2 సిద్ధు, ఏ-3 సాయిలు రవితేజను పట్టుకోగా ఏ-1 గోల్డెన్ కార్తీక్ అతనిని హత్య చేశారని తెలిపారు. ఇది వరకే జిల్లాలో ఏ-1, ఏ-2, మృతుడు రవితేజలు పలు కేసుల్లో నిందితులుగా ఉన్నారాణి అన్నారు. జిల్లా ఇంచార్జ్ ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీ సురేందర్ల ఆదేశాల మేరకు 6 గంటల వ్యవధిలోనే ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీసులు కేసును ఛేదించి, నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి హత్యకు కారణమైన కత్తిని ముగ్గురి వద్ద నుండి 3 మొబైల్ ఫోన్లను, స్కూటీ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును ఛేదనలో కీలక పాత్ర పోషించిన పట్టణ సీఐ కరుణాకర్ రావు, సిబ్బంది, సీఐ సునీల్ కుమార్, సీసీఎస్ సీఐ చంద్రశేఖర్, జైనథ్ సీఐ సాయినాథ్, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. నేరస్తుల పై రౌడీ షీట్ ఓపెన్ చేయనున్నట్లు డీఎస్పీ తెలిపారు.



### నిర్మల్ జిల్లా చేపల రుచి
## రాష్ట్ర మంతా తెలియాలి

■ ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకొని
■ మహిళా సంఘాలు ఆర్థికంగా
అభివృద్ధి చెందాలి డీఆర్డీఓ, డీఆర్డీఏ విజయలక్ష్మి

నిర్మల్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)
తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ ఆఫీస్ నిర్మల్ శాఖ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు రూపాయలు 50 కోట్ల రుణ వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ, డీఆర్డీఏ విజయలక్ష్మి మాట్లాడుతూ రుణాలను మహిళలు అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటిగ్రేటెడ్ ఫామింగ్, చేపల ఉత్పత్తిలాంటి రకరకాల విషయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా చేపల రుచి రాష్ట్ర మంతా తెలియజేయాలన్నారు. నిర్మల్ పేరు వినగానే కొయ్య బొమ్మలతో పాటు చేపల ప్రస్తావన కూడా వచ్చేటట్టుగా చేయవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బ్యాంకుల ద్వారా పొందుతున్నటువంటి రుణాలతో కొత్త వ్యాపారాలు చేయడానికి వినియోగించి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మల్ జిల్లాలోని మహిళా సంఘాలు తక్కువ ఎన్పీఏతో తమ ఘనతను చాటారని, తీసుకున్న రుణాలు ద్వారా మంచి వ్యాపారాలు చేసి స్థితిగతులను మెరుగుపరుచుకోవాలని కోరారు. ఎల్డిఎం రాంగోపాల్ మాట్లాడుతూ సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఏపీవై, పీఎంజెజెబివై, పీఎం ఎస్బివైలో తప్పనిసరిగా చేరాలని కోరారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ శ్రీ రామారావు గారు మాట్లాడుతూ నిర్మల్ జిల్లా యొక్క అభివృద్ధికి తోడ్పడే ఎటువంటి పరిశ్రమలకైనా రుణాలు ఇవ్వటానికి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిద్ధంగా ఉందని, జిల్లాలోని తమ యొక్క 32 శాఖల ద్వారా మహిళలకు రుణాలు అందజేస్తున్నట్లు, ప్రతి ఒక్కరు ఆక్వా వ్యాపారము, పౌల్ట్రీ, డైరీ, మిల్క్ ట్రాకింగ్ పరిశ్రమలకు రుణాలు పొందాలని, కల్తీ లేని ఉత్పత్తులపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఓ, డిఆర్‌డిఏ విజయలక్ష్మి మహిళలకు రూ.50 కోట్ల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఏపీడి జ్ఞానేశ్వర్, ఎస్ఎంబి విలాస్, ఎస్ఎంఎ అభినయ, ఏపీఎంలు పాల్గొన్నారు.

# ఏడాదిలోనే 54 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే

మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి



ఆదిలాబాద్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా, ఏడాదిలోనే నిరుద్యోగులకు 54 వేల ఉద్యోగాలిచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకే దక్కుతుందని మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్ట భద్రులు ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీకే జై కొట్టాలని అన్నారు. 33 ఏళ్లుగా విద్యాసంస్థలు నడుపుతున్న మంచి విద్యావేత్త నరేందర్‌రెడ్డికి పీఆర్టీయు మద్దతిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఆదిలాబాద్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు అవసరమని, కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక కేటాయిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆర్మూర్ రైల్వే లైన్ కోసం కేంద్ర రైల్వే మంత్రి తో చర్చించడం జరిగిందని, ఇరు ప్రభుత్వాలు 50 శాతం చొప్పున నిధులతో ఈ ప్రాజెక్ట్ ముందుకు కదలనుందని తెలిపారు. ఎయిర్ పోర్ట్ కు ప్రణాళికలు జరుగుతున్నాయని తెలిపారు. ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి పట్టభద్రులందరు తమ మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షుడు జీవన్ రావు, కౌన్సిలర్ ఇమ్రాన్, నాయకులు మోర ఆశన్న, షకీల్, డేరా కృష్ణ రెడ్డి, అఖిల్ రెడ్డి, కొండూరి రవి, శ్రవణ్ పాల్గొన్నారు.

## భక్తుల కోరికలు తీర్చే రాజేశ్వరుడు



దస్తూరాబాద్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)
భక్తుల పాలిట కొంగు బంగారం, కోరిన కోరికలు తీర్చే స్వామిగా గొడిసెర్యాల రాజన్న స్వామి వెలుగొందుతున్నారు. శివనామస్మరణతో ఆ రాజేశుడిని పూజిస్తే కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. గోదావరి ఒడ్డున వెలిసిన రాజేశుడు నిత్యం భక్తులతో పూజలను అందుకుంటున్నాడు. నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలంలోని గొడిసెర్యాలలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం మహా శివరాత్రి కి ముస్తాబైంది. 27 ఏండ్ల క్రితం వెలిసిన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.

### రోడ్డు ప్రమాదంలో
## యువకుడి దుర్మరణం



కన్నెపల్లి, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)
మండల కేంద్రంలోని పోలంపల్లి స్టేజ వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీ కొనడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలు తగిలాయని కన్నెపల్లి ఎస్సై గంగారం తెలిపారు. వివరాల్లోకెళ్తే మంగళవారం ఉదయం వీగాం గ్రామానికి చెందిన దుర్గం రాజేష్ (29) కొరియర్ బాయ్‌గా పనిచేస్తూ అతని సోదరుడు అభిలాష్‌తో కలిసి మల్లీడికి వెళుతున్నాడు. ఈ క్రమంలో పోలంపల్లి స్టేజ వద్ద ఎదురుగా వస్తున్న పెరకపల్లికి చెందిన శ్రావణ్ కుమార్ బైక్ పై అతివేగంతో వచ్చి రాజేష్ వెళ్తున్న బైక్‌ను ఢీ కొట్టాడు. దీంతో రాజేష్ అక్కడికక్కడే మృతి చెందగా అతని సోదరుడు అభిలాష్ కి గాయాలయ్యాయి. వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని,కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## కాసిపేటను అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దాలి

జడ్పీ కార్యనిర్వహణ అధికారి గణపతి



కాసిపేట, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)
జిల్లాలోని కాసిపేట మండలాన్ని 100 శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, జిల్లా వయోజన విద్యాధికారి ఎ.పురుషోత్తం, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. దుర్గా ప్రసాద్, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్ లతో కలిసి వయోజన విద్యాశాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం కాసిపేట మండలాన్ని 100 శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. కాసిపేట మండలంలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడానికి వాలంటీర్లను గుర్తించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 100 రోజులలో 100 శాతం అక్ష రాస్యత సాధించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ఇచ్చోడ, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)
బజార్‌హత్నూర్ మండలంలోని అనంతపూర్ గ్రామంలో అర్ధరాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన హనుమంతు ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు కాలిపోయింది. స్థానికులు మంటలను ఆర్పివేశారు.



## మార్చి 5 నుంచి
# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు

**పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి - ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా వచ్చే నెల 5 నుంచి ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఈ మేరకు జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవితో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చే మార్చి నెల 5 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఇంటర్ పరీక్షలకు మొత్తం 18880 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 31 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో ఎస్.ఈ కి సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేర్చాలన్నారు. పోస్టల్ అధికారులు ప్రశ్నాపత్రాలను జాగ్రత్తగా తరలించాలని, మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని కోరారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ లు అనుమతిలేదని స్పష్టం చేశారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, పోలీస్ బందోబస్తు, తదితర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా చూడాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డీఎస్పీ జీవన్ రెడ్డి, డీఐఈఓ రవీందర్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత, పరీక్షల విభాగం గణేశ్, ధన్‌రాజ్, శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వాంకిడి మండలంలో
# గుర్తుతెలియని శవం లభ్యం

**వాంకిడి, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**

వాంకిడి మండలంలో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని టోల్ ప్లాజా సమీపంలోని ఖమాన ఎక్స్ రోడ్డు సమీపంలోని జాతీయ రహదారి పక్కన ఓ వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అతని వద్ద ఊరు, పేరుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించలేదు. దీంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసిఫాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆచూకీ తెలిసిన వారు వాంకిడి పోలీస్టేషన్ లేదా ఎస్సై 8712670531 సమాచారం ఇవ్వాలని కోరారు.

# నేడు పత్తి కొనుగోళ్లు నిలిపివేత

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని జిన్నింగ్ మిల్లులో బుధవారం పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి భాస్కర్ తెలిపారు. మహా శివరాత్రి పురస్కరించుకొని ఒక్కరోజు మాత్రమే కొనుగోళ్లు నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

# రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**

కాసిపేట మండల కేంద్రానికి చెందిన దుర్గం క్రాంతి (29) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. క్రాంతి మద్యానికి బానిసయ్యాడని.. మరో వైపు అప్పు చెల్లించాలని ఒత్తిళ్లు రావడంతో సోమవారం రాత్రి సుబ్బారావు పల్లిగ్రామానికి వెళ్లే మార్గంలో గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

## కాంగ్రెస్ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు కృష్ణవేణి

**ముథోల్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**

అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని కాంగ్రెస్ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు కృష్ణవేణి కోరారు. మండల కేంద్రంలోని శ్రీ పశుపతి నాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరిని మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి ఘనంగా సన్మానించారు. ముథోల్ నియోజకవర్గం ఇంచార్జ్ నారాయణరావు పటేల్ ఆదేశాలతో ముథోల్ మం డల కేంద్రంతో పాటు విట్టోలి,బోరేగాం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముథోల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి, ముథోల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దుడ్డు ప్రసాద్,ప్రేమ్ నాథ్ రెడ్డి, ఖలీద్ పటేల్, ముత్యం రెడ్డి, నాగేష్, దిగంబర్ పాల్గొన్నారు.



# పన్నుల వసూలు ప్రక్రియను వేగవంతం చేయాలి



**నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**నిర్మల్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని మున్సిపాలిటీలలో అన్ని రకాల పన్నుల వసూలు ప్రక్రియను త్వరిత గతిన పూర్తిచేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని నిర్మల్, ఖానాపూర్, బైంసా మున్సిపాలిటీలలో వాణిజ్య, నీటి, వ్యాపార ప్రకటనల పన్నుల వసూలు వంద శాతం పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీల వారీగా పన్ను వసూలు లక్ష్యం, ఇప్పటి వరకు పూర్తి చేసిన పన్ను వసూలు వివరాలను మునిసిపాలిటీల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ మొత్తంలో పన్నులు కట్టకుండా ఉన్న వారి జాబితాను సిద్ధం చేసి, అందులోని మొదటి వంద మందికి రెడ్ నోటీసులను జారీ చేయాలన్నారు. ఇప్పటివరకు రెడ్ నోటీసులు జారీ చేసిన వారి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వాణిజ్య సముదాయాల అద్దెలు వసూలు చేయాలన్నారు. వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్ లు, నిర్మల్ మున్సిపాలిటీ డిఈ హరిభువన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## రాండమైజేషన్ ప్రక్రియను
# పరిశీలించిన కలెక్టర్

**నిర్మల్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**

మంగళవారం సాయంత్రం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఉపాధ్యాయ పట్టభద్రుల, ఎమ్మెల్సీ ఎన్నికలకు వినియోగించే బ్యాలెట్ బాక్సుల రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌తో కలిసి ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాలెట్ బాక్సుల రాండమైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల సిబ్బందికి అందించబోవు ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. 25 మంది సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఎన్నికల సామాగ్రిని రవాణా చేసే వాహనాలన్నింటికీ జిపిఎస్ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో కండిషన్లో ఉన్న వాహనాలను వినియోగించాలన్నారు. అదనంగా వాహనాలను, సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో నిర్మల్, బైంసాల ఆర్డిఓలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డిలు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, తహసిల్దార్ రాజు, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రిమ్స్ ఆసుపత్రిని పరిశీలించిన కలెక్టకర్



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**

రిమ్స్ ఆసుపత్రిలోని సదరం క్యాంప్ ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. ఈ సందర్భంగా అంగవైకల్యం కలిగిన వారిని పరీక్షించడం జరుగుతుందని, ఇప్పటి వరకు కొన్ని రకాల వాటిని పరీక్షించడం జరిగిందనీ, భవిష్యత్తులో 21 రకాల అంగవైకల్యం గల వారిని గుర్తించే అవకాశం ఉందని, అందులో ఆర్థో, మానసిక న్యూరోలజిస్ట్, తదితర వాటిని గుర్తించే అవకాశం ఉందని, ఇదివరకు స్లాట్ బుక్ నిర్వహించడం జరిగిందనీ, ఇప్పుడు అప్రూవల్ అయిన తరువాత ఎక్కువ మందికి సదరం క్యాంపులో నిర్ధారణ చేసే అవకాశం ఉంటుందన్నారు. అన్ని రకాల పరీక్షలకు రిమ్స్ ఆసుపత్రిలో అనుకూలంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కొత్త భవన నిర్మాణం పూర్తి అయిన తరువాత ఇందులోనే సదరం క్యాంప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఇందులో రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జై సింగ్, రవీందర్, మిల్కా, తదితరులు ఉన్నారు.





# ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం పర్వం

- ప్రలోభాల పర్వం షురూ ■ చివరి రోజు హోరెత్తిన ప్రచారం ■ ప్రలోభాలపై ప్రత్యేక నిఘా
- పట్టభద్రుల ఓట్లకు ఒకే అభ్యర్థి ■ గెలుపు కోసం ఆరాటం ■ పెద్దల సభకు వ్యూహ ప్రతివ్యూహాలు
- ఓటర్లకు డబ్బుల పంపిణీకి ఎక్స్‌పర్ట్‌ల నియామకం..

- ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం..
- రేపు పోలింగ్ ■ మార్చి 3న ఓట్ల లెక్కింపు..
- ఎన్నికల నిర్వహణకు అధికారుల సమాయత్తం
- నేడు పోలింగ్ సిబ్బంది సామగ్రి అందజేత
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రత
- వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియ..
- సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్లు..

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం 5గంటలతో ముగిసింది. ఆయా జిల్లాల్లో మొత్తం 54 మంది పట్టభద్రుల విభాగంలో నామినేషన్లు దాఖలు చేయగా టీచర్ ఎమ్మెల్సీ కోసం 16 మంది బరిలో నిలిచారు. నామినేషన్ దాఖలు ప్రక్రియ ఈ నెల 8తో ముగియగా గత 20 రోజులుగా అభ్యర్థులు, వారి మద్దతు దారులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీజేపీల పట్టభద్రుల అభ్యర్థులు ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, చిన్నమల్లె, అంజిరెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించగా, స్వతంత్ర అభ్యర్థులు తమకు ఉన్న మార్గాల ద్వారా ముమ్మరంగా ప్రచారం చేశారు. ఆయా నియోజకవర్గాల పరిధిలో త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మధ్య పోటీ నెలకొంది.

మెదక్ -నిజామాబాద్-ఆదిలాబాద్- కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ను పారదర్శకంగా నిర్వహించేందుకు ఉమ్మడి జిల్లా అధికారయంత్రాంగం సిద్ధమవుతోంది. ఆదిలాలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్లు ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొరకు నియమింబడిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, అదనపు ప్రిసైడింగ్ అధికారులకు ఈపాటికే శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 27న జరిగే పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రిసైడింగ్ అధికారి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా పర్యవేక్షించాల్నారు. 26న ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో సామగ్రి పంపిణీ కేంద్రానికి చేరుకోవాలని, సకాలంలో రిపోర్టు చేసి పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన సామగ్రి, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పరిశీలించి కేటాయించిన ప్రకారం ఉన్నవాటి వివరాలు సరి చూసుకుని తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్సులకు సీలు వేయాలని, సిబ్బంది కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ వెబ్ కాస్టింగ్ ఉంటుందని, విధుల్లో నిర్లక్ష్యం లేకుండా వ్యవహరించాలని, పోలింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపట్లు లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. బ్యాలెట్ బాక్సుల్లో సీలుపై సిబ్బందికి శిక్షణ అందించారు. కలెక్టరేట్ పోలింగ్ విధులు నిర్వహించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కోసం ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు.

**ఓటర్లకు డబ్బు, మద్యం పంపిణీతో ఎర..**
ఆదిలాబాద్ - నిజామాబాద్- కరీంనగర్ - మెదక్ జిల్లాల టీచర్ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ఇద్దరు అభ్యర్థులు నడుమ తీవ్ర పోటీ నెలకొంది. ఉపాధ్యాయ సంఘాలలో పెద్ద సంఘంగా ఉన్న అభ్యర్థి ఎన్నికల్లో జాతీయ పార్టీ మద్దతు ఇస్తున్న అభ్యర్థితో పోటీ పడుతున్నారు. మరో "ఉపాధ్యాయ సంఘాల నేత కూడా ఎన్నికలను ప్రతిష్టాత్మకంగానే తీసుకున్నారు. అయితే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో గుర్తింపు పొందిన టీచర్ నియోజకవర్గ ఓటర్ల జాబితా ఆధారంగా వారిని ప్రత్యక్షంగా కలుస్తున్నారు. ప్రతి ఓటర్‌కు రూ. 3 వేల చొప్పున నగదు ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. దీనికి తోడు మందు విందు కార్యక్రమాలు విచ్చలవిడిగా సాగినట్లు చెబుతున్నారు. ఈ పోరు ఇద్దరు అభ్యర్థులు నడుమ తీవ్ర ఉత్కంఠకు దారితీస్తున్నది.

**పట్టభద్రుల నుంచి ఒక్కరే...**
పట్టభద్రుల నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో ఒక్క అభ్యర్థి మాత్రమే పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. అయితే ఓటరుకు ఇంత నగదు అన్నట్లు కాకుండా... విద్యార్థి సంఘాలు ఉద్యోగ సంఘాలు ఇతర నాయకత్వం వహించే సంఘాల నేతలకు భారీగా మందు, విందు కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ప్రచారం తర్వాత మిగిలిన రెండు రోజులను సద్వినియోగం చేసుకునేందుకు అభ్యర్థులు తీవ్రంగా కృషి చేస్తున్నారు.

**ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు : సీపీ శ్రీనివాస్**
రామగుండం పోలీసు కమిషనరేట్‌లో పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్టు రామగుండం సీపీ శ్రీనివాస్ తెలిపారు. మంచిర్యాల జిల్లాలో 21 లొకేషన్లలో 58పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. అన్నీ పోలింగ్ స్టేషన్లకు నంబర్ మార్క్, వెబ్ కాస్టింగ్ జియో ట్యాగింగ్ పూర్తి చేశామన్నారు. 19రూట్ మొబైల్స్, 17స్ట్రైకింగ్ ఫోర్స్, 5 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 7ఎఫ్ఎస్‌టీ, 6ఎస్ఎస్‌టీ టీములు ఏర్పాటు చేసినట్టు సీపీ తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి మొత్తం 78 పోలీసు అధికారుల సిబ్బందితో పాటు 560 మంది అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ 163సెక్షన్ అమలు చేస్తున్నట్టు తెలిపారు.

# మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

**రిజర్వ్ బ్యాంక్ ఇండియా ఆధ్వర్యంలో - ఆర్థిక అక్షరాస్యత పై 2-కే రన్**
**పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా, విద్యార్థులు**






ఆదిలాబాద్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)
బ్యాంకుల ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రత్యేకంగా మహిళలు, మహిళా యువత బ్యాంకుల ఆర్థిక అక్షరాస్యతపై సంపూర్ణ అవగాహన కలిగి పొదుపుతో పాటు బ్యాంక్‌ల ద్వారా అర్థిక స్వావలంభనాన్ని పొంది తమ తమ కుటుంభ అర్థిక స్థితిగతులను మెరుగు పరుచుకోవాలని అన్నారు. రిజర్వు బ్యాంక్ అఫ్ ఇండియా వారు ఆర్థిక అక్ష రాస్యత వారోత్సవాలలో భాగంగా మంగళ వారం ఇందిర ప్రియదర్శిని స్టేడియం నుండి 500 వందల మంది మహిళలతో 2-కేరన్ ర్యాలీ ప్రారంభించారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేల బ్యాంక్ రుణాలు అందించాలని సూచించారు. రిజర్వు బ్యాంక్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 28 వరకు నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలని, వారోత్సవాలను పురస్కరించుకుని లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రూపొందించిన గోడప్రతులను విన్న ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఆర్థిక అక్షరాస్యత కింద జిల్లాలో చేపట్టే కార్యక్రమాల గురించి అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రధానంగా పొదుపు పై విద్యార్థులకు వ్యాస రచన పోటీలను ఏర్పాటు చేయాలని, అవగాహన ర్యాలీలు, వినియోగదారులతో ఆర్థిక అక్షరాస్యత సమావేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్పల్ కుమార్, రీజనల్ మెనేజర్ ప్రభుదాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మంచిర్యాల, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంచిర్యాల జిల్లా కేంద్రంతో పాటు చెన్నూర్‌లోని కత్తెరశాల ఆలయం, బెల్లంపల్లిలోని బుగ్గ ఆలయాలు శివరాత్రి వేడుకలు సిద్ధమయ్యాయి. జిల్లా కేంద్రంలోని గోదావరిలో శివరాత్రి పండుగను పుర స్కరించుకొని పుణ్య స్నానాలు ఆచరించే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. గోదావరిలో మంచిర్యాల వైపు నీరు పూర్తిగా ఇంకిపోగా అవతలివైపు నీటి ప్రవాహం ఉంది. దీంతో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు మంగళవారం నది పరిసరాలను పరిశీలించారు. ఎక్స్‌కావేటర్ల సాయంతో గోదావరిలో కాలువ తవ్వడం ద్వారా అటు వైపు ఉన్న నీటిని ఇవతలి ఒడ్డుకు తరలించారు. దీంతో పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఇక్కట్లు తొలగిపోయాయి. అలాగే గోదావరి ఒడ్డున పుష్కర ఘాటు వద్ద కూడా పెద్ద సంఖ్యలో భక్తులు స్నానాలు ఆచరించే అవకాశం ఉండడంతో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నల్లాలు ఏర్పాటు చేశారు. నదీ పరిసర ప్రాంతాలను మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేశారు. పుణ్య స్నానాలకు వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండడంతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపడుతున్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో బందో బస్తు చర్యలు చేపడుతున్నారు.

**ముస్తాబైన గౌతమేశ్వర ఆలయం...**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని గోదావరి ఒడ్డున గల గౌతమేశ్వర ఆలయం వేడుకలకు ముస్తాబైంది. గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం గౌతమేశ్వర ఆలయంలోని శివుడు, నందీశ్వర విగ్రహాలను దర్శించుకోవడం ఆనవాయితీ. వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండడంతో ఆలయ పరిసరాలను శుభ్రం చేయించారు. భారీ కేడ్లు ఏర్పాటు చేశారు.



# శివోహం

**నేడు శివునికి రుద్రాభిషేకం...**
గోదావరి రోడ్డులో నూతనంగా నిర్మించిన మహాప్రస్థానం ఆవరణలో ఉన్న శివుని విగ్రహానికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. శివరాత్రి పండుగను పురస్కరించుకొని శివుని విగ్రహావిష్కరణతో పాటు సుమారు 30 నుంచి 40 మంది వరకు వేదపండితులతో ఉదయం 6.30గంటలకు రుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందుకోసం మహాప్రస్థానంలో అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేశారు. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం భక్తులు శివుని దర్శనం చేసుకొనేలా ఏర్పాటు చేశారు. రుద్రాభిషేకం అనంతరం అక్కడికి విచ్చేసే భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నారు.

**నేడు వేలాల మల్లన్న జాతర...**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధ వారం వేలాల జాతర ప్రారంభమై మూడురోజులపాటు జరగనుంది. శివరాత్రి రోజున గట్టు మల్లన్నకు భక్తులు గోదావరి నదిలో స్నానాలు ఆచరించి నీటిని కొత్త కుండలో నింపుకుని గుట్టపైకి కాలినడకన తీసుకువెళ్లి బోనాలు వండి సమర్పిస్తారు. పట్నాలు చెల్లించి రాత్రిపూట జాగారం చేస్తారు. గుట్టపై ఉన్న చెలిమ నీటిని భక్తులకు ప్రసాదంగా పూజారులు అందజేస్తారు. రాత్రి ఒగ్గు పూజారులు ఆధ్వర్యంలో పెద్ద పట్నం వేస్తారు. భక్తులు నైవేద్యాలు వండి బోనాలు సమర్పిస్తారు.

**జాతరకు ఏర్పాట్లు...**
మహాశివరాత్రిని పురస్కరించుకుని గుట్ట మల్లన్న, గట్టు మల్లికార్జున స్వామిని దర్శించుకోవడానికి వస్తున్న భక్తుల కోసం చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. గుట్టపైన 50 సీసీ కెమెరాలను, డ్రోన్ కెమెరాలను పర్యవేక్షించను న్నట్లు ఏసీపీ తెలిపారు. అత్యవసర సమయాల్లో జైపూర్ ఏసీపీ 8712656548, శ్రీరాంపూర్ సీఐ 8712656549, జైపూర్ ఎస్ఐ 8712656551లను సంప్రదించాలన్నారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నారు.

**ముస్తాబైన బుగ్గ ఆలయం...**
బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామ సమీపంలో గల బుగ్గ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 25 నుంచి 27 వరకు మహాశివరాత్రి వేడుకలు జరగనున్నాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించనున్నారు.

**బుగ్గ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం..**
కన్నాలలోని బుగ్గ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని బెల్లంపల్లి, చెన్నూరు ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గడ్డం వివేక్ పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యేలు బుగ్గ దేవాలయాన్ని సందర్శించారు.

**కత్తెరసాల మల్లికార్జునస్వామి ఆలయంలో..**
మండలంలోని కత్తెరసాల మల్లికార్జునస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగే జాతర ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఆలయం ఎదుట భక్తుల నీడ కోసం పామియానాలను ఏర్పాటు చేశారు. బుధవారం జరిగే శివపార్వతుల కల్యాణానికి ఏర్పాట్లు చేశారు.



## 108 వాహనంలో మహిళ ప్రసవం

**మామడ, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన గంగ సాగరిక మంగళవారం అర్ధరాత్రికి పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించారు. వెంటనే సిబ్బంది గ్రామానికి వెళ్లగా పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో ఇంటి వద్దనే సురక్షితంగా ప్రసవం చేశారు. గంగ సాగరిక రెండవ సంతానంలో పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. ఈఎంటి శేఖర్, పైలట్ విజయ్ లు ప్రథమ చికిత్స చేసి నిర్మల్ ఆసుపత్రికి తరలించారు.

## కుభీర్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాంచందర్



**కుభీర్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
కుభీర్ మండల నూతన తహసీల్దార్‌గా రాంచందర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంత కాలం ఇంచార్జ్ తహసీల్దార్‌గా పని చేసిన అశోక్ బైంసా డిప్యూటీ తహసీల్దార్‌గా బదిలీ కావడంతో ఆయన స్థానంలో హైదరాబాద్ కమిషనర్ సర్వే సెటిల్మెంట్, ల్యాండ్ రికార్డ్స్‌గా పని చేసిన రాంచందర్ కుభీర్ మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న రైతులకు సంబంధించిన పనులను త్వరిత గతిన చేసేందుకు కృషి చేస్తానన్నారు. దీంతో కార్యాలయంలో ఉన్న గదులను పరిశీలించి సిబ్బందితో అడిగితెలుసుకున్నారు.

## కోదండరాం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వైద్యులు



**సిర్పూర్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
సిర్పూర్‌లో నిర్వహించిన కొమురం భీమ్ జిల్లా ఆర్ ఎంపీ, పీఎంపీ యూనియన్ ఆధ్వర్యంలో, గ్రామీణ వైద్యులకు మద్దత్తుగా నిలిచిన తెలంగాణ ఉద్యమనేత ఎమ్మెల్సీ కోదండరామ్‌కు కృతజ్ఞతతో ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు, సంఘ సభ్యులు, సిర్పూర్ మండల ఆర్ఎంపీ, పీఎంపీ సభ్యులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్

**ముథోల్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఓవైసీ నగర్‌లో మంగళవారం పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. 230 ఇళ్లలో సోదా లు చేసిన పోలీసులు ఎలాంటి అనుమతి పత్రాలు లేని 104 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు సీజ్ చేశారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహిం చారు. అందరూ పండగలు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు.

# ప్రభుత్వ పథకాలను కలిసికట్టుగా అమలు చేద్దాం

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రభుత్వ పథకాలను జిల్లాలో గెజిటెడ్ అధికారుల సహకారంతో సమర్థవంతంగా అమలు చేద్దామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ లోని తన ఛాంబర్ లో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, ఆదిలాబాద్ జిల్లా శాఖ రూపొందించిన డైరీని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రూపొందించిన డైరీలో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పథకాలతో పాటు సమాచారాన్ని పొందుపరచడం అందరికీ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన విస్తృత సమాచారాన్ని పొందుపరిచి డైరీ ని రూపొందించినందుకు గెజిటెడ్ అధికారులు సంఘం నాయకులను కలెక్టర్ అభినందించారు. డైరీని రూపొందించేందుకు సహకారం అందించినందుకు సంఘం అధ్యక్షులు శివకుమార్ కలెక్టర్ కు పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు



తెలిపారు. ఇందులో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివకుమార్, రామారావు, సలహాదారులు రాజేంద్ర దేశ్పాండే, అసోసియేట్ అధ్యక్షులు ప్రవీణ్, ఉపాధ్యక్షులు రాజేషుడు, వామన్ రావు,ప్రదీప్ కుమార్, రజనీకాంత్ రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలు అరుణ, కోశాధికారి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు అనిల్, నరేష్, వినూత్న, నిర్వహణ కార్యదర్శి మహేష్, ప్రచార కార్యదర్శి సంతోష్, కార్యాలయ కార్యదర్శి ధర్మేందర్, క్రీడల కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు భగత్ రమేష్, చంద్రశేఖర్, నరేష్, సరోజ, మోహన్, జైపాల్ తదిరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్ బకాయిలు చెల్లించాలి




**ఆదిలాబాద్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న రూ. 8 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు చెల్లించకపోతే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గణేశ్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని సంఘం కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యురాలు దీపలక్ష్మి, వెంకటేశ్ ఉన్నారు.

## పోలీస్ స్టేషన్, సఖీ కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఆదిలాబాద్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం మహిళా పోలీసు స్టేషన్, సఖి కేంద్రం సందర్శించారు. పోలీసు స్టేషన్ పని తీరుపై అవగాహన, రిపోర్టులు ఎలా ఫైల్ చేయాలనే విషయాలపై ఏఎస్ఐ అనిత అవగాహన కల్పించారు. వేధింపులు, హింస వంటి సమస్యలకు పోలీసు సహాయం ఎలా పొందాలో వివరించారు. సఖీ కేంద్రం సేవలను సెంటర్ అడ్మిన్ సరస్వతి తెలిపారు. కో-ఆర్డినేటర్ యశోద ఉన్నారు.



## సీసీఐ కొనుగోళ్లపై సీబీఐ విచారణ జరపాలి

### ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్



**కాగజ్‌నగర్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
సిర్పూర్ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని, సీసీఐ పత్తి కొనుగోళ్లు నిలిపివేయడం వల్ల రైతులు నష్టపోయారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. సిర్పూర్ కాటన్ మిల్లు వద్ద పత్తి రైతులను, మిల్లుల యాజమాన్యాన్ని కలిసి సమస్యలను పరిశీలించిన ఆయన, సీసీఐ కొనుగోళ్లు నిలిపివేయడం అనుమానాస్పదమని వ్యాఖ్యానించారు. రైతుల్ని ప్రైవేట్ దళారులకు బలి చేయడమే ప్రభుత్వ లక్ష్యమా? అని ప్రశ్నించారు.

**రైతుల్ని దోచుకునే కుట్ర !**
సాంకేతిక లోపాలను సాకుగా చూపుతూ, ప్రైవేట్ దళారులకు లాభం చేకూర్చే విధంగా పత్తి కొనుగోళ్లు ఆపివేశారని ఆరోపించారు. తేమ, క్వాలిటీ అనే పేరుతో రైతులను రెండు వారాలు రోడ్ల పై పడిగాపులు కాసేలా చేస్తున్నారని విమర్శించారు. సీసీఐ మద్దతు ధర రూ.7,421 ఉండగా, ప్రైవేట్ దళారులు కేవలం రూ. 6,500కే కొనుగోలు చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వాలు ఏమిచేస్తున్నాయి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీసీఐతో, కేంద్రంతో చర్చించకపోవడం రైతుల పై నిర్లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుందని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇద్దరు బీజేపీ కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు, సిర్పూర్ ఎమ్మెల్యే ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. కేంద్ర వ్యవసాయ మంత్రిని ఒప్పించి, మార్చి 15 వరకు సీసీఐ కొనుగోళ్లు కొనసాగించాల్సిందిగా డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో రైతులు ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొలేదని, రైతుబంధు వంటి పథకాల ద్వారా రైతులకు భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో రైతు భరోసా, రుణమాఫీ, కౌలు రైతులకు 15,000, కూలీలకు 12,000 రూపాయలు ఇస్తామన్న వాగ్దానాలన్నీ మోసమయ్యాయని ఆరోపించారు. రైతుల ఆందోళనకు సిద్ధం ! మార్చి 15 లోపు సీసీఐ పత్తి కొనుగోళ్లు పునరుద్ధరించకపోతే, రైతులతో కలిసి జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి



## చెన్నూరు ఎమ్మెల్యే వివేక్

**చెన్నూరు, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
మహాశివరాత్రిని పురస్కరించుకుని ఉత్తర వాహిని గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి సూచించారు. మంగళవారం చెన్నూరులోని గోదా వరి తీరాన్ని పరిశీలించారు. ఆయన మాట్లా డుతూ గోదావరి తీరంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, షామినా యాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కత్తెరసాల మల్లికార్జున స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

**జైపూర్ :** మహాశివరాత్రిని పురస్కరించుకుని వేలాల జాతరకు వచ్చే భక్తులకు వీఐపీ పాస్‌లను బంద్ చేశామని ఎమ్మెల్యే వివేక్ పేర్కొన్నారు. మంగళవారం వేలాలలో జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పోలీ సులు పంచాయతీరాజ్,దేవాదాయ శాఖ అధికారుల కృషితో జాతర ఏర్పాట్లను చేశార న్నారు. ఏసీపీ వెంకటేశ్వర్, శ్రీరాం పూర్ సీఐ వేణుచందర్, ఎస్ఐ శ్రీధర్, ఈవో రమేష్ ఉన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**




**మంచిర్యాల, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
ఈ నెల 27వ తేదీన జరుగనున్న మెదక్-నిజామాబాద్ - ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహణ కొరకు అధికారులు, సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అధికారులు, సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాసనమండలి సభ్యుల ఎన్నికల పోలింగ్ ఈ నెల 27వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని, ఇందు కొరకు బ్యాలెట్ బాక్సుల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసుకొని ఎన్నికల సామాగ్రితో ఈ నెల 26వ తేదీన పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ క్రమంలో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లాలో 60 బృందాల ర్యాండమైజేషన్ చేయడం జరిగిందని, ఈ బృందాలలో 60 మంది ప్రిసైడింగ్ అధికారులు, 181 మంది పోలింగ్ అధికారులు, 25 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజున పట్టభద్రుల ఎన్నికల్లో 19 వేల 41 మంది పురుషులు, 11 వేల 880 మంది మహిళలు, ఉపాధ్యాయుల ఎన్నికల్లో 999 మంది పురుషులు, 665 మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని, జిల్లాలో ఉపాధ్యాయ ఎం.ఎల్.సి. ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలు, పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇందులో 8 కామన్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తమ విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలని, జిల్లాలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కె.వై.ప్రసాద్, హాజీపూర్ తహశీల్దార్ శ్రీనివాస్ రావు దేశ్పాండే, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో రేణుకా ఎల్లమ్మకు బోనాలు

**నిర్మల్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ గీతా పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలోని అక్కాపూర్ రేణుకా ఎల్లమ్మ బోనాలు వైభవోపేతంగా జరిగాయి. మంగళవారం ఉదయం నిర్మల్ గీతా పారిశ్రా మిక సహకార సంఘం నుండి గౌడ కులస్తులు, మహిళలు మంగళ హారతులతో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకు వెళ్లారు. అక్కా పూర్ గ్రామంలో ఉన్న ఆలయం వరకు గౌడశెట్టి నర్సయ్య బృందం ఆధ్వర్యంలో భారీ ఎత్తున నృత్య విన్యాసాలు చేస్తూ అమ్మవారిని ఊరేగించారు. బైండ్ల వారి మేక గావు పట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. సుమారు 500 మంది మహిళలు మంగళ హారతులతో అమ్మవారి ఊరేగింపు చేపట్టారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో పరిసర గ్రామాలకు చెందిన గౌడ కులస్తులు పెద్ద ఎత్తున ఈ యాత్రలో పాల్గొన్నారు. అనంతరం అక్కాపూర్ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారి కళ్యాణం నిర్వ హించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీహరి రావు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శోభ సత్యనారాయణ గౌడ్, మామడ మాజీ జెడ్పిటిసి సభ్యులు సుధా జీవన్ గౌడ్ సహా సంఘం పెద్దలు లింగా గౌడ్, దేవేందర్ గౌడ్ రాజా గౌడ్, వేణుగోపాల్ గౌడ్, కృష్ణ మోహన్ గౌడ్, రవీందర్ గౌడ్, మురళీ గౌడ్, గణేష్ గౌడ్, రమేష్ గౌడ్, సాయిబాబా గౌడ్, గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా హీరాసుక జయంతి వేడుకలు

**ఇచ్చోడ, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
భారతదేశ చరిత్రలోనే ఆదివాసీలు మూలవా సీలు అని పర్దన్ సంఘం జిల్లా అధ్యక్షులు ఉయిక సుదర్శన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల ఆదివాసీ నగర్‌లో పర్దన్ పురోహిత్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఆదివాసీ గోండి ధర్మ గురు హీరాసుక జయంతి ఉత్సవ వేడుకలు సంస్కృతి సంప్రదాయలతో ఆదివాసీ వాయిద్యాలు అయిన కీకి, కాలికొం, డోలు కాలికొం ప్రత్యేక వాయిద్యాలతో ర్యాలీ చేపట్టి కొమరం భీమ్ కు విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆదివాసీ నగర్‌లో ధర్మ గురు హీరా సుక జెండాను పరన్ సంఘం జిల్లా అధ్యక్షులు ఉయిక సుదర్శన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పర్దన్ పాటిల్ ఉయిక బలి రామ్, కల్పనా తోటి సంఘం అధ్యక్షులు నైతం రమేష్, గేడం పాల్గొన్నారు.

## గుండెపోటుతో లైన్ ఇన్స్‌పెక్టర్ మృతి

**కుభీర్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**



మండలంలోని కుభీర్ సబ్ స్టేషన్ పరిధిలో పని చేస్తున్న విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ దావు (56) గుండెపో టుతో మృతి చెందాడు. దావు భార్య ఆరోగ్యం బాగా లేకపోవ డంతో నిజామాబాద్ ఆసుపత్రికి తీసుకువెళ్లాడు. రెండు రోజులుగా ఆసుపత్రిలోనే ఉన్నాడు.అక్కడే గుండెపోటు రావడంతో మృతి చెందిన ట్లు స్థానికులు తెలిపారు. దావు మృతి పట్ల విద్యుత్ శాఖ ఏఈ ఆదిత్య, విద్యుత్ శాఖ సిబ్బంది సంతాపం తెలిపారు.

## మార్చి 6న ప్రజాభిప్రాయ సేకరణ

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు మనుగడ పైనే బెల్లంపల్లి పట్టణ భవిష్యత్తు ఆధారపడి ఉందని మందమర్రి జీఎం దేవేందర్ అన్నారు. బెల్లంపల్లి శాంతిఖని ప్రాజెక్టు కార్యాలయంలో ఇవాళ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు పున ర్వ్యవస్థీకరణతోనే ఉద్యోగ అవకాశాలు, భూగర్భం నిక్షేపాల వినియోగం మెరుగుపడుతుందన్నారు. పట్టణ అభివృద్ధి, శాంతిఖని భవిష్యత్తు కోసం మార్చి 6న పబ్లిక్ ఇయరింగ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పాత శాంతిగని ఆవర ణలో ఉదయం 11 గంటలకు ప్రజాభిప్రాయ సేకరణ జరు గుతుందన్నారు. లాంగ్ వాల్ ప్రాజెక్టు కాల పరిమితి పెంచడం కోసం పబ్లిక్ ఇయరింగ్ నూ కంపెనీ తలపెట్టిం దని పేర్కొన్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ ఓపెన్ కాస్ట్ కోసం కాదని అండర్ గ్రౌండ్ మైన్ కొనసాగింపు కోసమే అని స్పష్టం చేశారు. శాంతిగని పరిసర గ్రామాల అభివృద్ధికి సింగరేణి తరఫున డీఎంఎఫ్ నిధులు వెచ్చిస్తున్నామన్నారు. శాంతిగని పరిసర గ్రామాల అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామన్నారు. ఇప్పటికే సింగరేణి సేవలు కొనసాగుతున్నాయన్నారు. శాంతిఖని 2 ఓసీ బెల్లంపల్లిలో మూతపడిన శాంతిఖని -2 గనిని ఓపెన్ కాస్ట్ యోచన లేదని జీఎం దేవేందర్ వెల్లడించారు. కంపెనీ ప్రతిపాదనలో ఓసీ లేదన్నారు. ఇది ఒట్టి ప్రచారమే అని కొట్టి పారేశారు. ఈ విషయంలో ప్రజలు ఎటువంటి భయానికి లోను కావద్దన్నారు. ఈ సమావేశంలో ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్, శాంతి గని ప్రాజెక్ట్ ఆఫీసర్ అబ్దుల్ ఖాదిర్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్,ఐ ఈ డీ రాజన్న, ఇన్వైరాల్ మెంట్ అధికారివెంకటరెడ్డి, ఎస్ ఎస్ ఓ రవి, వెల్ఫర్ ఆఫీసర్, రవికుమార్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం కేవలం 3 క్వింటాళ్ల వరకే కందులు కొనుగోల్లు చేస్తుండడంతో ఎమ్మెల్యే పాయల్ శంకర్ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుతో మాట్లాడి మరో 3 క్వింటాళ్లు అదనంగా కొనుగోల్లు చేసే విధంగా చేసినందుకు మార్కెట్ యార్డులో మంగళవారం స్థానిక రైతులు పాయల శంకర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రాకేష్ రెడ్డి, రైతులు కర్ణాకర్ రెడ్డి, రాకేష్, ప్రతాప్ యాదవ్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం

**మంచిర్యాల, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
ప్రశాంతమైన వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహణే లక్ష్యమని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. ఎన్నికల సందర్భంగా మంగళవారం నస్పూర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం పోలీస్ అధికారులు, సిబ్బంది సమావేశం జరిగింది. ఈ నెల 27న జరుగనున్న పోలింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద, ఇతర డ్యూటీలు, రూల్ మొబైల్స్ ఇన్‌చార్జి అధికారులకు సూచనలు సలహాలను ఇచ్చారు. డీఆర్‌సీ సెంటర్ నుంచి బ్యాలెట్‌లు పోలింగ్ స్టేషన్‌కు చేరే వరకు తిరిగి పోలింగ్ ముగిసి డీఆర్‌సీకి చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, రూరల్ సీఐ ఆకుల అశోక్, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



## విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణం

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ బ్రహ్మంగారి ఆలయంలో ఈ నెల 26న విశ్వకర్మల కులదైవం వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు విశ్వ బ్రాహ్మణ సంఘం ప్రతినిధి వెంకటస్వామి తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. కల్యాణోత్సవం అనంతరం పట్టణంలో శోభాయాత్ర తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు, కులస్తులు హాజరై జయప్రదం చేయాలన్నారు.




## పట్టభద్రులకు ముఖ్యమంత్రి భరోసా

**మందమర్రి, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో పట్టభద్రులందరికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా కల్పించారని రానున్న రోజుల్లో మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్‌లు విడుదల చేయడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకట స్వామి తెలిపారు. మంగళవారం పట్టణంలో ని 24వ వార్డు ఊరు మందమర్రిలో విలేకరు ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ ఎస్ పదేళ్ల పాలనలో ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్‌లు ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిధుల కొరత ఉన్నా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరో వైపు రాష్ట్ర ప్రగతి కోసం సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నా రన్నారు. ఈ నెల 27న జరగ నున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మొద టి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావే శంలో కాంగ్రెస్ నాయకులు నోముల ఉపేందర్‌గౌడ్, బండి సదానందం పాల్గొన్నారు.

# ఇలాంటి అవకాశాలు ఒక్కసారే వస్తాయి : తమన్నా



మిల్కీ బ్యూటీ తమన్నా ఒకానొక సమయంలో టాలీవుడ్‌ను ఏలింది. వరుసగా సినిమాలు చేసి మంచి క్రేజ్ తెచ్చుకుంది ఈ అమ్మడు. తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. శ్రీ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది.. హ్యాపీడేస్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో బిజీగా మారిపోయింది. తమన్నా ప్రస్తుతం తెలుగులో సినిమాలు తగ్గించింది. హిందీ మీద ఎక్కువ ఫోకస్ పెట్టింది ఈ చిన్నది. తెలుగులో చివరిగా చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో చేసింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇదిలా ఉంటే తమన్నా త్వరలోనే పెళ్లి పీటలెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో రిలేషన్ లో ఉంది ఈ బ్యూటీ. ఇటీవల స్పెషల్ సాంగ్స్ లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుందో. రీసెంట్ గా విడుదలైన 'సీ 2' చిత్రంలో తమన్నా స్పెషల్ సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఓ వైపు సినిమాలు ,ఆరో వైపు స్పెషల్ సాంగ్స్ చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. ప్రస్తుతం తెలుగులో ఓదెల అనే సినిమా చేస్తుంది. తాజాగా తమన్నా చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. జీవితంలో ఒక్కసారే ఇలాంటి సినిమాల్లో నటించే అవకాశం వస్తుంది. కాశీలో ఈ చిత్రం ప్రారంభించిన నాటి నుంచి ఇందులో మ్యాజిక్ ఉందనే భావన కలిగింది. మేము ఏదైతే మ్యాజిక్ ఫీలయ్యామో ఆడియన్స్ కూడా అదే ఫీలవుతారని ఆశిస్తున్నా అని తమన్నా తెలిపింది.



# మొత్తం శివ నామస్మరణే

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' త్వరలో ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌తో 'కన్నప్ప' మూవీపై హై ఎక్స్‌పెక్టేషన్స్ క్రియేట్ కాగా.. రీసెంట్‌గా వచ్చిన 'శివ శివ శంకరా' అనే పాట సోషల్ మీడియాలో చార్ట్ బస్టర్‌గా నిలిచింది. అంతే కాకుండా ఈ పాట సోషల్ మీడియాలో ఎన్నో రికార్డులు క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే ఈ సాంగ్‌ను 80 మిలియన్ల (8కోట్ల) మంది వీక్షించారు. ఇక ఇన్‌స్టాగ్రామ్‌లో రెండు లక్షలకు పైగా రీల్స్ చేశారు. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఈ పాట ఆకట్టుకుంది. పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఈ ట్రెండ్‌లో చేరి రీల్స్‌తో తమ భక్తిని చాటుకుంటున్నారు. ఇక సోషల్ మీడియా మొత్తం శివ నామస్మరణే కనిపిస్తోంది. అంతటా శివ శివ శంకరా అనే పాటే వినిపిస్తోంది. దీంతో మహా శివరాత్రి సందర్భంగా ఈ పాట మరింతగా ట్రెండ్ అవుతోంది అనడంలో అతిశయోక్తి లేదు అంటున్నారు చిత్ర బృందం. ఈ పాట అద్భుతమైన విజయం సాధించడంపై నటుడు-నిర్మాత విష్ణు మంచు మాట్లాడుతూ.. 'శివ శివ శంకరా' పాటకు వచ్చిన అద్భుతమైన స్పందన చూసి మేం చాలా సంతోషిస్తున్నాం. ప్రజలు దానిని స్వీకరించిన విధానం, రీల్స్ చేస్తూ తమ తమ భక్తినిప్రదర్శిస్తుండటం ఆనందంగా ఉంది. ఇంతలా ఈ పాట ట్రెండ్ అవుతుందని మేం ఊహించలేదు. శివరాత్రి వస్తున్నందున ఈ పాట మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని అర్థం అవుతోంది' అని అన్నారు. కాగా.. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన 'కన్నప్ప' చిత్రం ఏప్రిల్ 25న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది.

# వారే నా బెస్ట్ సమంత

ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో బెస్ట్ హీరోయిన్ ఎవరో సమంత తెలిపారు. పార్వతీ తిరువోతు (ఉల్లొళుక్కు), సాయి పల్లవి (అమరన్), నజ్రియా (సూక్ష్మదర్శిని), అలియా భట్ (జిగ్రా), అనన్య పాండే (సీటీఆర్‌ఎల్), దివ్య ప్రభ (ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్). వీరంతా రాక్‌స్టార్స్. ఇంకెవరినైనా మర్చిపోయి ఉంటే మరో వీడియో చేసి చెబుతా అని సరదాగా సంభాషించారు. ''నెగెటివ్ ఆలోచనలను అధిగమించడానికి ప్రత్యేకంగా చేసేదేమీ లేదని, రెగ్యులర్‌గా చేసే మెడిటేషన్ తదితర వాటి వల్ల నెగెటివిటీ దూరం అవుతుందనుకుంటున్నా'' అని తెలిపారు. ఇటీవల కొన్ని రోజులు ఫోన్‌కు దూరంగా ఉన్నా. మొబైల్ లేకపోవడంతో మరో ప్రపంచంలో ఉన్నట్టు అనిపించింది. దానికి ఎంతగా అడిక్ట్ అయ్యామో అర్థమైంది'' అని సమంత అన్నారు. ప్రస్తుతం సమంత 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్'లో నటిస్తున్నారు. 'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకత్వం వహిస్తున్నారు. తన నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్‌లో 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని గత సంవత్సరం ప్రకటించారు. ఇప్పటిదాకా దానిపై మరో అప్‌డేట్ రాలేదు.

# మణిరత్నం సినిమాలో ఛాన్స్ కొట్టేసిన నవీన్ పోలిశెట్టి

టాలీవుడ్ యువ కథానాయకుడు నవీన్ పోలిశెట్టి బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. తాజాగా ఆయన దిగ్గజ దర్శకుడు మణిరత్నంతో సినిమా చేయబోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, జాతి రత్నలు, మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు నవీన్. సినిమా సినిమాకు గ్యాప్ తీసుకునే నవీన్ ఇటీవల యాక్సిడెంట్ కావడంతో చేయికి గాయం అయ్యింది. దీంతో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. అయితే నవీన్ ప్రస్తుతం చేస్తున్న చిత్రం అనగనగా ఒకరాజు. మీనాక్షి చౌదరీ ఈ సినిమాలో కథనాయికగా నటిస్తుంది. ఈ సినిమా అనంతరం నవీన్ మణిరత్నం సినిమాలో చేయబోతున్నట్లు తెలుస్తుంది. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిరచనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మణిరత్నం విషయానికి వస్తే.. ప్రస్తుతం థగ్ లైఫ్ అనే సినిమను తెరకెక్కిస్తున్నాడు. కమల్ హాసన్, శింబు ప్రధాన పాత్రల్లో వస్తున్న ఈ చిత్రం ఈ సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.





## హరిహర వీరమల్లు నుంచి కొల్లగొట్టినాదిరో...

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'హరిహర వీరమల్లు' నుండి సెకండ్ సింగిల్ 'కొల్లగొట్టినాదిరో' సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. కథానాయకుడు పవన్ కళ్యాణ్ తో పాటు కథానాయిక నిధి అగర్వాల్ పై ఈ పాటను నైట్ ఎఫెక్ట్స్ లో చిత్రీకరించారు. విశేషం ఏమంటే... ఇందులో అనసూయ భరద్వాజ్‌తో పాటు పూజిత పొన్నాడ కూడా స్పెషల్ అప్పీయరెన్స్ ఇచ్చింది. 'కోర కోర మీసాలతో, కొదమ కొదమ అడుగులతో... కొంటెకొంటె చణుకులతో, కొలిమి లాంటి మగటిమితో... సరసర వచ్చినాడు చిచ్చర పిడుగంటి వాడు' అంటూ సాగే ఈ పాటను చంద్రబోస్ రాశారు. దీనిని ఎం.ఎం. కీరవాణి స్వరపర్చగా, దీనిని మంగ్లీ , రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల గానం చేశారు.ఎ.ఎం. రత్నం సమర్పణలో ఆయన సోదరుడు దయాకరరావు 'హరిహర వీరమల్లు' సినిమాను నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా ఇది విడుదల కాబోతోంది. తొలి భాగాన్ని మార్చి 28న విడుదల చేయబోతున్నారు. ఈ సినిమాకు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు.

## ఓటీటీలోకి ఎమర్జెన్సీ




కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఎమర్జెన్సీ'. పలుమార్లు వాయిదా పడుతూ వచ్చి చివరకు జనవరి 17న థియేటర్లలో విడుదలై బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలకే పరిమితమైంది. త్వరలో ఇది ఓటీటీ వేదికగా ప్రేక్షకులకు అందుబాటులో ఉండనుందని కంగన తాజాగా ప్రకటించారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా మార్చి 17 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుందని తెలిపారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితాన్ని ఆధారంగా చేసుకొని 'ఎమర్జెన్సీ' చిత్రాన్ని రూపొందించారు. అత్యవసర పరిస్థితి ప్రకటించిన సందర్భాన్ని ఆధారంగా చేసుకొని దీనిని సిద్ధం చేశారు. ఇందిరాగాంధీగా కంగనా నటించగా.. జయప్రకాశ్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, అటల్ బిహారీ వాజ్‌పేయిగా శ్రేయాస్ తల్పడే నటించారు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. రూ.60 కోట్లతో దీనిని రూపొందించగా.. రూ.21 కోట్లు మాత్రమే ఈ సినిమా రాబట్టినట్లు అంచనా.





# శివ శివ శంభో..

**హరహర మహా దేవ శంభో శంకర**
**మహా శివరాత్రికి ముస్తాబైన ఆలయాలు**
**శివనామస్మరణతో మారుమోగనున్న శైవక్షేత్రాలు**
**భక్తుల కోసం ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు**








**(ప్రభాత సమాచారం)** త్రిమూర్తులలో మొదటి వాడు బ్రహ్మ సృష్టికర్త.. రెండో వాడు విష్ణువు సంరక్షకుడు.. మూడోవాడు శివుడు. పరమశివుడు లింగాకారంలో పుట్టినరోజు మహా శివరాత్రి కావడంతో శివుడికి ఇష్టమైన ఆ రోజున శివపూజ జరపడం మంచిదని శైవం చెబుతోంది. అందుకే అభిషేకాలు, బిల్వార్చనలను శివరాత్రినాడు విధిగా చేస్తుంటారు. శివరాత్రి నాడు పగలంతా ఉపవాసం, రాత్రిపూట లింగార్చన, జాగరణం చేస్తారు. లింగార్చన తరువాత పార్వతీ, పరమేశ్వరుల కల్యాణం చేయడం కూడా ఆచారంగా వస్తోంది. తెలిసైనా, తెలియకైనా కొన్ని నీళ్ళు శివలింగం మీద పోసి మారేడు దళాలను అక్కడ పెడితే భోళాశంకరుడు అనుగ్రహించి కోరిన కోర్కెలు నెరవేరుస్తాడని భక్తుల నమ్మకం.

### అయిదు రకాలు..

శివరాత్రులు అయిదు రకాలు. అవి.. నిత్య శివరాత్రి, పక్ష శివరాత్రి, మాస శివరాత్రి, మహాశివరాత్రి, యోగశివరాత్రి. నిత్యశివరాత్రి అంటే ప్రతిరోజూ రాత్రిపూట చేసే శివారాధన. పక్ష శివరాత్రి అంటే ప్రతి పదిహేను రోజులకొకసారి శివార్చన కోసం నిర్దేశించిన రాత్రి చేసే పూజా. మాసశివరాత్రి అంటే ప్రతి మాసంలోనూ శివపూజకు ఉద్దేశించిన రాత్రి. మిగతా శివరాత్రులు ఏవి కుదిరినా కుదరకపోయినా ఏడాదికొకసారి వచ్చే మహాశివరాత్రినాడు శివపూజ చేయడం పుణ్యప్రదం. మహాశివరాత్రి మాఘమాసం కృష్ణపక్షంలో అర్ధరాత్రి ఉండే చతుర్దశి తిథినాడు వస్తుంది. చతుర్దశి ఈతిథి శివుడికి ఎంతో ప్రీతికరమైంది. అందులోనూ కృష్ణచతుర్దశి అంటే అమావాస్యకు ముందు వచ్చే చతుర్దశి తిథి మరీ ప్రీతికరమైంది. ఆ కారణంగానే ప్రతి మాసంలోనూ వచ్చే కృష్ణచతుర్దశి తిథులు మాసశివరాత్రులుగా ఉంటాయి. సంవత్సరంలోని పన్నెండు శివరాత్రులలో మాఘమాసంలో వచ్చే శివరాత్రి శివుడికి బాగా ఇష్టమైంది కాబట్టి దాన్ని మహాశివరాత్రి అని అంటారు.

### నాలుగు రకాల అభిషేకాలు..

శివరాత్రినాటి లింగోద్భవ సమయంలో చేసే అభిషేకాలలో కూడా కొన్ని నియమాలున్నాయి. రాత్రి జాగరణం చేస్తూ నాలుగు జాములలోనూ నాలుగు సార్లు నాలుగు రకాలుగా అభిషేకాలు చేస్తుంటారు. మొదటి జాములో పాలతో అభిషేకించి, పద్మాలతో పూజచేసి పెసర పప్పు, బియ్యం కలిపి పులగం వండి శివుడికి నైవేద్యం పెడతారు. రుగ్వేద మంత్ర పఠనం జరుపుతారు. రెండో జాములో పెరుగుతో అభిషేకం, తులసీ దళార్చనచేసి, పాయసం నైవేద్యంపెట్టి యజుర్వేద మంత్రాలను చదువుతారు. మూడోజాములో నేతితో అభిషేకించి, మారేడు దళాలతో అర్చించి, నువ్వుల పొడి కలిపిన తిను బండారాలను నివేదిస్తారు. సామవేద మంత్రపఠన చేస్తారు. నాలుగో జాములో తేనెతో అభిషేకంచేసి నల్ల కలువలతో పూజించి అన్నం నివేదిస్తారు. అధర్వణ వేద మంత్రాలను పఠిస్తారు.

### శివదర్శనం చేసుకున్నా పుణ్యమే..

అభిషేకాలు చేసే శక్తిలేనివారు అభిషేకం చేసేటప్పుడు శివదర్శనం చేసుకున్నా పుణ్యమే నంటారు. నాలుగో జాము ముగిశాక ఉదయంపూట శివుడిని ఊరేగిస్తారు. ఇలా ఊరేగించడం వెనుక ఓ సామాజిక అంతరార్థం ఉంది. అందుకే భక్తులు శివరాత్రి రోజు అభిషేకం చేసి జాగారం చేయడం ఆనవాయితీగా వస్తోంది. శివుడు మిగతా దేవతలతో పోలిస్తే సులువగా అనుగ్రహం ఇస్తాడని నమ్మిక. శివనామంతో సర్వపాపాలు హరించుకుని పోతాయని అంటారు. అందుకే మనదేశంలో అనేక శైవాలయాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. శివుడు లయకారకుడు. శివారాధకులకు మహాశిరాత్రి పర్వదినం. ఉపవాసం ఈ పండగ ప్రత్యేకత. శివుడు భోళా శంకరుడు కావడంతో అడగకుండానే వరాలిచ్చే దేవుడిగా ప్రతీతి. శివరాత్రి రోజు ఉపవాసంతో... రాత్రి అభిషేకించి జాగారం చేస్తే ముక్తి లభిస్తుందని భక్తుల నమ్మకం. అందుకే శివరాత్రి జాగారాలకు ప్రాధాన్యం ఉంది.

### లింగోద్భవ కాలం..

ఈశాన సంహిత ప్రకారం శివుడు అర్ధరాత్రి సమయంలో తేజోలింగంగా ఆవిర్భవించాడు. అదే లింగోద్భవ కాలం. కాశితో పాటు జ్యోతిర్లింగ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు జరుపుతారు. వినాయక చవితి, శ్రీరామ నవమి లాంటి పండుగలలో దేవుళ్లను పగటిపూట పూజిస్తారు. శివరాత్రినాడు శివుడిని రాత్రిపూట మాత్రమే పూజించడం, మిగిలిన పండుగలలా పంచభక్ష్య పరమాన్నాలతో కాక ఉపవాస దీక్షతో శివరాత్రి పండుగను జరుపుకోవడం ఓ విశేషం. యోగి అయినవాడు తన యోగబలం చేత యోగనిద్రలోకి వెళ్లే రాత్రిని యోగ శివరాత్రి అని అంటారు. సాధారణంగా రాత్రిపూట దేవీపూజను, పగటిపూట దేవపూజను చేయడం ఒక ఆచారంగా ఉంటుంది. కానీ శివరాత్రి విషయంలో మాత్రం ఇది భిన్నంగా కనిపిస్తుంది. శివరాత్రి రోజున రాత్రిపూటే శివపూజ జరుగుతుంది. ఇలా శివ ఆరాధన రాత్రిపూట జరగడానికి ఓ కారణం కూడా ఉంది. పూర్వం ఓసారి ప్రళయం వచ్చినప్పుడు అంతా కటికచీకటిగా మారిపోయింది. ఆ సమయంలో లోక కల్యాణం కోసం పార్వతీదేవి శివుడిని గురించి తపస్సు చేసింది. ఆనాటి పార్వతి తపస్సు మెచ్చిన శివుడు ఆ చీకటిని పోగొట్టి మళ్లీ మామూలుగా రాత్రి, పగలు ఏర్పడేలా చేశాడు. దాంతో జీవులన్నీ మళ్లీ ఆనందించాయి. తాను చేసినట్లుగా అంత రాత్రివేళ శివుడిని గురించి పూజలు చేసినవారికి సర్వసుఖాలు కలిగేలా అనుగ్రహించమని పార్వతీదేవి శివుడిని ప్రార్థించింది. శివుడు అందుకు అంగీకరించాడు. పార్వతి చేసిన శివపూజకు గుర్తుగా ఆనాటి నుంచి మహాశివరాత్రి పూజా పర్వదినం ఏర్పడింది.

---

**శివరాత్రికి ముస్తాబైన**

# పశుపతినాథ్ ఆలయం

**భక్తుల కోరిన కోరికలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న క్షేత్రం**



**ముథోల్,ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)** నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లోని అతి పురాతనమైన పశుపతి నాథ్ శివాలయం మహా శివరాత్రికి ముస్తాబైంది. మొక్కిన మొక్కులు తీర్చే ఇలవేల్పుగా విరజిల్లుతుంది. 2007 ఏప్రిల్ మా సంలో 2వ తేదీన తవ్వకాల్లో భారీ శివలింగాలు బయటపడ్డాయి, కాకతీయ కాలం నాటి ఆలయం తవ్వకాల్లో బయటపడిందని ఆలయ మహిమానిత్వం కలదని వయోవృద్ధులు తెలుపుతున్నారు. ఈ ఆలయంలో ప్రతీ సంవత్సరం మా శివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని రెండు రోజుల పాటు ప్రత్యేక పూజలతో పాటు జాతర జరుగుతుంది. గ్రామ కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ జాతర అంగరంగ వైభవంగా జరుపుతారు. ఈ జాతరకు తెలంగాణ ప్రాంతం నుండే కాకుండా మహారాష్ట్ర నుంచి సైతం భక్తులు తరలివస్తారు. కోరిన కోరికలు తీర్చే దైవంగా భక్తులకు నమ్మకం. ఆయా ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు.

**నేటి నుంచి జాతర ప్రారంభం...**

ముందు అఖండ హరినామ సప్తాహం నిర్వహి స్తారు. జాతర ముగింపు రోజు ఈ సప్తాహ ముగుస్తుంది. సప్తాహ ఏడు రోజులు భజన సంకీర్తనలు చేస్తారు. బాసర



వచ్చిన భక్తులు ఈ శివాలయం దర్శించుకునేందుకు ముథోల్‌కు వస్తుంటారు.

**జాతరకు ఏర్పాట్లు పూర్తి...**

మహా శివరాత్రి సందర్భంగా శివాలయంలో 26, 27 తేదీల్లో జాతర జరుగుతుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని చేస్తున్నారు. 2న బుధవారం ఉదయం 6 గంటలకు పంచగవ్య ప్రోక్షణ, లఘున్యాస, పూర్వక ఏకాదశిని, లింగోద్భవ పూజ రుద్రాభిషేకం, అభిషేకం, పూజ, 27న ఉదయం 7 గంటలకు లఘున్యాస రుద్రాభిషేకం, అన్న పూజ, తదితర కార్యక్రమాలు జరుగుతాయి. అలాగే మహా శివరాత్రికి మండలంలోని ఎడ్బిడ్, చించాల, రాంటెక్, తరోడా, వెంకటాపూర్, విట్టోలి, గ్రామాల్లో ఆలయాలు ముస్తాబయ్యాయి.



### ద్వాదశ జ్యోతిర్లింగాలు

- 1) సోమనాథేశ్వరుడు- గుజరాత్‌లోని సోమనాథ్‌లో ఉంది
- 2) శ్రీ మల్లికార్జునుడు- ఆంధ్ర ప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా శ్రీశైలంలో వుంది.
- 3) మహాకాళేశ్వరుడు- మధ్య ప్రదేశ్‌లోని ఉజ్జయినిలో వుంది.
- 4) ఓంకారేశ్వరుడు- మధ్య ప్రదేశ్‌లోని ఇండోర్‌కు 80కిలోమీటర్ల దూరంలో వుంది.
- 5) కేదాశ్వరుడు- ఉత్తర ప్రదేశ్‌లోని హిమాలయ పర్వత పంక్తిలో భాగమైన కేదారపర్వతంపై కేదారేశ్వరుడు నెలవై వున్నాడు.
- 6) భీమ శంకరుడు- మహారాష్ట్రలోని పూనాకు 75 మైళ్ల దూరంలో సహ్యాద్రి పర్వత పంక్తుల్లో వెలసిన దివ్య క్షేత్రమిది.
- 7) విశ్వేశ్వరుడు- ఉత్తర ప్రదేశ్‌లోని కాశీ క్షేత్ర జ్యోతిర్లింగంజ.
- 8) త్ర్యంబంకేశ్వరుడు- మహారాష్ట్ర నాసిక్ జిల్లాలోని త్ర్యంబకేశ్వరం పవిత్ర గోదావరి నది జన్మస్థలి.
- 9) వైద్యనాథేశ్వరుడు- మహారాష్ట్రలోని భిర్‌జిల్లా పర్లీలో వెలిసిన జ్యోతిర్లింగం.
- 10) నాగేశ్వరుడు- మహారాష్ట్రలోని భిర్‌జిల్లా పర్లీలో వెలిసిన జ్యోతిర్లింగం.
- 11) రామేశ్వరుడు- తమిళనాడులోని రామేశ్వరంలో వెలిసిన జ్యోతిర్లింగం.
- 12) ఘృశ్శేశ్వరుడు- మహారాష్ట్రలోని దౌలతాబాద్‌లో 20కి.మీ దూరంలో వుంది.



కాంగ్రెస్ పార్టీతోనే

# సామాజిక న్యాయం సాధ్యం

- ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు
- దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేతమైన వర్గీకరణ నిర్ణయాన్ని తీసుకున్నారు
- ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం
- డప్పుచప్పుల మధ్య ఘన స్వాగతం

**ఉట్నూర్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
సబ్బండ వర్గాలకు సమ న్యాయాన్ని చేకూర్చేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం ఉట్నూరు మండల కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతంతో కలసి పాల్గొన్నారు. ముందుగా మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్, లోక్ సాహిర్ అన్నాబావు సాఠె, మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డప్పు చప్పుల మధ్య సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని తీసుకున్నారని తెలిపారు. ప్రతి పక్షనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్రంలో కులగనున్న చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. 10ఏళ్ళు అధికారంలో ఉన్న బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు చేయలేని అభివృద్ధిని 1 సంవత్సరంలో చేసి చూపెట్టారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు సీఎం రేవంత్ రెడ్డిని బద్నామ్ చేస్తున్నాయని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కొందరు బీజేపీ కనుసన్నలో నడుచుకుంటూ... బీజేపీ పార్టీ వల్లే వర్గీకరణ సాధ్యమైందని చెప్పుకోవడం సరైనది కాదని అన్నారు. దేశంలో మతాల, కులాల మధ్య చిచ్చు పెట్టి ప్రశాంతంగా ఉన్న భారతవణిని అగ్ని గుండగా మార్చింది బీజేపీ పార్టీ కాదా అని ప్రశ్నించారు. దళితులు, ఆదివాసిలపై దాడులు చేస్తున్న మతతత్వ బీజేపీ పార్టీకి వత్తాస్తూ పలకడం దేనికి సంకేతమని, రాబోయే రోజుల్లో దేశం ప్రమాదాన్ని ఎదురుకోబోతుందని, రాజ్యాంగమే మనకు రక్ష అని, ఆ రాజ్యాంగాన్ని రక్షించడానికి కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద 12కోట్ల మంజూరు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.







## వెడ్మ ఫాండేషన్ ద్వారా చదువు కోసం విద్యార్థినికి రూ.50 వేల ఆర్థిక సహాయం



**ఉట్నూర్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
దివంగత ఆదివాసీ ఉద్యమకారుడు ఉయిక సంజీవ్ కుమార్తె ఉయిక ప్రియాంక చదువుల నిమిత్తం వెడ్మ ఫాండేషన్ ద్వానా రూ.50వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం వెడ్మ ఫాండేషన్ వ్యస్థాపకుడు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అందించారు.

## ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

**ఉట్నూర్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
ఐటీడీఏ పరిధిలో ఆశ్రమ పాఠశాలల్లో చదు వుతున్న విద్యార్థులకు ఏఎన్ఎం నిరంతరంగా అందుబా టులో ఉండి వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనీ ఐటీడీఏ డీడీ ఏర్రయ్య, అడిషనల్ ఏజెన్సీ డీఎంహెచ్ ఓ మనోహర్ సూచించారు. మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్ పీఎంఆర్సీ మీటింగ్ హాల్ లో ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎంలకు ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నిర్వ హించారు. విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు.

## వీధి కుక్కల నివారణకు సత్వర చర్యలు తీసుకోవాలి



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో కుక్కల దాడుల నుంచి ప్రజలకు రక్షణ కల్పించే అంశంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు వీధి కుక్కల నుంచి రక్షణ కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిర్మల్, ఖానాపూర్, బైంసా మున్సిపాలిటీలలో వీధి కుక్కల వల్ల ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కుటున్నందున వాటి నియంత్రణకు మున్సిపల్, వైద్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి వాటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. వీధి కుక్కలను పట్టుకునే బృందాలను ఏర్పాటు చేసి, వాటిని పునరావాసకేంద్రాలకు తరలించి, జనాభా నియంత్రణకు శస్త్రచికిత్సలు నిర్వహించాలని, అనంతరం వాటిని జనావాసాలకు దూరంగా రిజర్వు ఫారెస్ట్లలో విడిచిపెట్టాలని సూచించారు. వీధి కుక్కల పట్టివేతకు సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. కుక్క కాట్లకు గురై ఆసుపత్రులకు వచ్చే బాధితులకు వ్యాక్సిన్లు వేసి, మెరుగైన చికిత్సలను అందించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సంబంధిత వ్యాక్సిన్లను సరిపడినన్ని అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజలెవరు వీధి కుక్కల జోలికి వెళ్లకుండా ఉండాలని సూచించారు. వేసవికాలం సమీపిస్తున్నందున నీరు దొరకక కుక్కలు మరింత ఆగ్రహంతో ఉంటాయని, వాటికి పలు ప్రదేశాలలో తాగునీరు సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఈఈ పిఆర్ టి.శంకరయ్య, పశుసంవర్ధక అధికారి బాలిక్ అహ్మద్, నిర్మల్ మున్సిపాలిటీ డిఈ హరిభువన్, శానిటరీ ఇన్స్ పెక్టర్ దేవిదాస్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా కలెక్టరేట్ స్వాధీనానికి కోర్టు ఉత్తర్వులు

**నిర్మల్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా స్థానిక కోర్టు కీలక ఉత్తర్వులిచ్చింది. కలెక్టరేట్, ఆర్డీవో ఆఫీసు భవనాల స్వాధీనానికి మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. 1999లో గడ్డెన్న, శ్రీరాంసాగర్ జలాశయంలో భూములు కోల్పోయిన బాధితులకు పరిహారం చెల్లించాల్సి ఉండగా అధికారులు జాప్యం చేశారు. కలెక్టర్ రూ.6.79 కో ట్లు, ఆర్డీవో కార్యాలయం 1.45కోట్ల పరిహారం ఇవ్వాల్సి ఉంది. కానీ నష్టపరిహారం చెల్లించక పోవడంతో స్వాధీనానికి ఆదేశాలు జారీ చేశారు.






## ఏసీబీ వలలో ఎక్సైజ్ ఎస్సై, పీసీ

- రూ.10వేలు లంచం తీసుకుంటూ చిక్కిన వైనం
- భైంసా ఎక్సైజ్ కార్యాలయంలో సోదాలు

**ముథోల్, ఫిబ్రవరి 25 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో మంగళవారం సాయంత్రం ఆదిలాబాద్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆధ్వర్యంలో పక్కా సమాచారం మేరకు సిబ్బందితో కలిసి సోదలు నిర్వహించగా ఎక్సైజ్ మహిళా ఎస్సై, ఓ మహిళా కానిస్టేబుల్ లంచం తీసుకునే విషయంలో పట్టుబడ్డారు. అయితే భైంసా మండలంలోని ఓ గ్రామంలో ఇద్దరు తెల్ల కల్లు వ్యాపారులు తమతమ పరిధిలో తెల్లకల్లు అమ్ముకునే నేపథ్యంలో.. ఇటీవల ఒకరు తెల్ల కల్లు అమ్మకం తమకు కేటాయించిన పరిధి కాకుండా మా హద్దులో కొచ్చి ప్యాకెట్ల రూపంలో అమ్ముతున్నారని ఫిర్యాదు దారుడు కంప్లైంట్ ఇవ్వగా, హద్దులోకి రాకుండా చూసుకుంటానంటూ.. దానికి సదరు మహిళా ఎస్సై దాదాపు పదివేల రూపాయల అమౌంటు లంచం అడిగినట్లు ఫిర్యాదు దారుడు ఏసీబీకి సమాచారం అందించారు. దీంతో పక్కా సమాచారం అందుకున్నటువంటి ఏసీబీ సిబ్బంది రెడ్ హ్యాండెడ్గా ఎస్సై, కానిస్టేబుల్ని అదుపులోకి తీసుకున్నారు.